తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

# యోగాంధ్ర విజయవంతంకు పక్కా ప్రణాళిక

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి**



చిత్తూరు, జూన్ 6 ప్రభాతవార్త: జిల్లాలో యోగాంధ్రా కార్యక్రమం విజయవంతం చేయడానికి పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగశశిభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రొగ్రాం ఆఫీసర్లందరికీ యోగాంధ్ర కార్యక్రమంపై ముందస్తు ప్రిపేర్‌నెస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ జిల్లాల్లో అధికారులు అందరు పాల్గొనేలా కార్యక్రమంను రూపిందించడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున చిత్తూరు జిల్లాలో తలపెట్టనున్న యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లాలోని 500 మంది డాక్టర్లు హాజరు కావాలని అన్నారు. డాక్టర్లు, వైద్య అధికారులు, సిబ్బంది అందరు కలసికట్టుగా యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ గిరి, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ, జార్జి, రామ్మోహన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యాన్ బోల్తా

- రోడ్డు పాలైన రూ.12 లక్షల మద్యం
- బాటిళ్ళను పట్టుకుపోయిన ప్రజలు



శ్రీరంగరాజపురం, జూన్ 6 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండల పరిధిలో చిత్తూరు-పుత్తూరు రహదారిలో బసివిరెడ్డిపల్లి షికారీ కాలనీ వద్ద శుక్రవారం సాయంత్రం మద్యం తీసుకెళ్తున్న వ్యాను బోల్తా పడింది. ఒక్కసారిగా అదుపు తప్పి మద్యం వాహనం బోల్తా పడటంతో వాహనంలో వున్న మద్యం బాక్సులు రోడ్డు మీద పడ్డాయి. మద్యం బాక్కులు రోడ్డుపై పడటంతో ఒక్కసారిగా ప్రజలు మద్యం బాటిళ్ళ కోసం ఎగబడ్డారు. దొరిగిన మద్యం బాటిళ్ళను దొరికి నట్లు తీసుకెళ్ళి పోయారు. ఈ ఘటనలో సుమారు రూ.12 లక్షలు విలువైన మద్యం సరుకు నష్టం జరిగిందని ఎస్ఆర్‌పురం ఎస్ఐ సుమన్ వెల్లడించారు. పూతలపట్టు మండలం బండపల్లి వద్ద వున్న మద్యం డిపో నుండి కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామం వద్ద వున్న మద్యం షాపుకు మద్య తీసుకెళ్తూ వాహనం ఎస్ఆర్ పురం మండల పరిధిలో బసివిరెడ్డిపల్లి షికారీ కాలనీకి సమీపంలో బోల్తా పడింది. వాహనం బోల్తా పడటంతో వాహనంలో వున్న మద్యం మొత్తం నేలపాలైంది. మద్యం బాక్కులు ఒక్కసారిగా రోడ్డుపై పడటంతో కొన్ని బాక్కులు చినిగిపోయాయి. చినిగి పోయిన బాక్సుల నుండి మద్యం బాటిళ్ళు కన్పించడంతో అప్పటి వరకు ఎదో వాహనం బోల్తా పడిందని పట్టించుకోలని స్థానికులు మద్యం వాహనం బోల్తా పడిందని తెలియడంతో ఒక్కసారిగా పోటెత్తారు. మద్యం వాహనం నుండి సుమారు రూ.4 లక్షల మద్యం వరకు పూర్తి స్థాయిలో స్థానికులు పట్టుకెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే

# సామాజిక సమస్యలకు శాశ్వత పరిష్కారం




చిత్తూరు, జూన్ 6 ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతోనే సామాజిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తాయని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. చిత్తూరు సంతపేట ఆర్ఆర్ గార్డెన్‌లో శనివారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'సురక్షిత చిత్తూరు-మీభద్రత మా బాధ్యత' అనే వినూత్నమైన కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంను కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు ప్రారంభించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎదురవుతున్న బాల్య వివాహాలు, మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి సమస్యలు నేర సమస్యలు మాత్రమే కాకుండా సామాజిక సమస్యలన్నారు. ఈ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ ఒక్కటే బాధ్యత వహించలేదని, ప్రజల భాగస్వామ్యం, సహకారం అత్యంత అవసరమన్నారు. జిల్లాలో ప్రతి ఏడాది సుమారు 25 వేల మంది శిశువులు జన్మిస్తున్నారని, వాటిలో దాదాపు 2 వేల జననాలు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న బాలికలకు సంబంధించినవిదా గుర్తించబడుతున్నాయన్నారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ప్రజల భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. నేరాలు జరిగిన అనంతరం చర్యలు తీసుకోవడం కంటే నేరాలు జరగకుండా ముందస్తు అవగాహన కల్పించడం మరింత ప్రభావంతమైన విధానం అన్నారు. నాన్ కేడర్ ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎం.దేవదాస్, చిత్తూరు డీఎస్పీ వెంకట నారాయణ, జిల్లాలోని డిఎస్పీలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నీ సమస్యలే!

## ఎంఆర్‌పీ రేట్‌కు మించి వసూళ్లు .. లోపించిన పారిశుద్ధం .. సౌకర్యాలు అస్తవ్యస్తం!

తిరుపతి రవాణ, జూన్ 6 ప్రభాతవార్త

తిరుపతి బస్టాండ్‌లో అడుగుపెట్టిన ప్రయాణికుడికి మొదటి షాక్ దుకాణాల వద్దే ఎదురవుతోంది. ఎంఆర్‌పీ రూ.20 ఉన్న వాటర్ బాటిల్‌ను రూ.25 నుంచి రూ.30 వరకు విక్రయిస్తున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. కూల్‌డ్రింక్స్, బిస్కెట్లు, స్నాక్స్‌లకు కూడా అదనపు ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాండ్‌లో ఈ దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. అధికారుల తనిఖీలు కనిపించకపోవడంతో వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఎంఆర్‌పీ నిబంధనలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల జేబులకు చిల్లులు పెడుతున్న ఈ అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

**లోపించిన పారిశుద్ధం.. దుర్వాసనలతో ప్రయాణికుల అవస్థలు**

తిరుపతిలో ప్రముఖ పుణ్యక్షేత్రానికి ప్రధాన ద్వారంగా నిలిచే బస్టాండ్‌లో పరిశుభ్రత ఆశించిన స్థాయిలో లేదని ప్రయాణికులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, తగిన శుభ్రత లేకపోవడం కనిపిస్తోందని చెబుతున్నారు. మరుగుదొడ్ల నిర్వహణపై కూడా పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది పర్యవేక్షణ సరిపోవడం లేదని ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రోజుకు రెండు లక్షల వరకు ప్రయాణికులు వచ్చే బస్టాండ్‌లో కూర్చునే సదుపాయాలు చాలడం లేదని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల కుర్చీలు దెబ్బతినగా, మరికొన్ని చోట్ల సరిపడా ఏర్పాటు లేదు. రద్దీ సమయాల్లో ప్రయాణికులు నేలపై కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాల విస్తరణ జరగలేదనే విమర్శలు ఉన్నాయి. భారీ ఆదాయం సమకూరుతున్న బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని ప్రయాణికులు అంటున్నారు.




**పెచ్చులు ఊడుతున్న భవనాలు.. భద్రతపై పెరుగుతున్న అనుమానాలు**

బస్టాండ్‌లోని కొన్ని భవన భాగాలు మరమ్మతుల కోసం ఎదురుచూస్తున్నాయి. పెచ్చులు ఊడిపడుతున్న ప్రాంతాలు ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు మరింత కట్టుదిట్టంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. చిన్న చిన్న మరమ్మతులు సకాలంలో చేయకపోతే పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### ఆదాయం కోట్లలో.. సౌకర్యాలు మాత్రం అరకొర !

*తిరుపతి బస్టాండ్ ఆర్టీసీకి ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటిగా నిలుస్తోంది. ప్రతిరోజూ వేలాది బస్సులు, లక్షలాది ప్రయాణికులతో సందడిగా ఉండే ఈ కేంద్రం నుంచి గణనీయమైన ఆదాయం వస్తోంది. అయితే అదే స్థాయిలో సౌకర్యాల అభివృద్ధి కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణికుల సమస్యలు ఏళ్లుగా కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని అంటున్నారు. ఎంఆర్‌పీ ఉల్లంఘనలు, పారిశుధ్య లోపాలు, కూర్చునే సదుపాయాల కొరత వంటి సమస్యలు ఇప్పటికీ వెంటాడుతున్నాయి. తిరుమలకు వచ్చే భక్తుల్లో చాలామంది ఈ బస్టాండ్ ద్వారానే ప్రయాణిస్తుండటంతో ప్రభుత్వ ప్రతిష్ఠ కూడా దీనిపైనే ఆధారపడి ఉంటుందని గుర్తుచేస్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్టాండ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.*

# మంగంపేటలో ఓఎన్జిసి కంపెనీలపై విజిలెన్స్ దాడులు

### కంపెనీ యజమానుల గుండెలలో గుబులు...



ఓబులవారిపల్లి, 6 జూన్ ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఓ ఎన్ జి సి కి ముగ్గురాయి పిండిని ఎగుమతి చేసే మంగంపేటలో ఉండే ముగ్గురాయి కంపెనీలపై ఇటీవల పత్రికలలో వచ్చిన అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ అధికారులు స్పందించినట్లు తెలుస్తోంది. శనివారం తెల్లవారుజామున తిరుపతి నుంచి మంగంపేటకు బయలుదేరి వివిధ కంపెనీలపై విజిలెన్స్ దాడులు నిర్వహించి ఇక్కడ రికార్డులను ఎగుమతి చేసిన ముగ్గరై పౌడర్ పూర్తి సమాచారాన్ని తెలుసుకొని. పక్కకు పక్క కుండా విజిలెన్స్ కలకలాన్ని గోప్యంగా ఉంచాలని సమాచారం. విజిలెన్స్ దాడులతో కంపెనీలు యజమానులు గుండెల్లో గుబులు మొదలైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు గ్రావిటీ తక్కువ చేయండి పౌడర్ నాసిరకం ఎగుమతి చేస్తూ అగ్రిమెంట్ ప్రకారం గ్రావిటీ పంపించకుండా కొంతమంది అధికారులతో లోపాయ కారు ఒప్పందాలు కుదుర్చుకొని. అధికారులకు ఎరవేసి ఈ దందా నడుపుతూ కోట్లాది రూపాయలు లాభాలను అర్జిస్తూ కోట్లకు పడగలెత్తి బిజినెస్ సామ్రాజ్యాన్ని విస్తరింపజేస్తూ వివిధ మిల్లర్ల వద్ద సిఎన్జి గ్రేడ్ కనిజాన్ని కొనుగోలు చేసుకుని ఓఎన్జిసికి కుచ్చుటోపి పెడుతూ ప్రభుత్వ సంస్థలను డిమికి కొట్టించి కోట్లాది రూపాయలు అర్జిస్తున్నారని ఆరోపణలు ఉండడంతో విజిలెన్స్ దాడులు మొదలయ్యాయని తెలుస్తోంది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

తిరుపతి హెల్త్, జూన్ 6, ప్రభాతవార్త

జూన్ 28,29వ తేదీల్లో జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ శాంతకుమారి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ సమావేశ మందిరమునందు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు పల్స్ పోలియో సంబంధించిన అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వీ.బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి జూన్ 28వ తారీఖున తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు డాక్టర్ హరిత, డాక్టర్ మృదుల వాణి, డాక్టర్ సెల్వియా, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఇతర ప్రోగ్రాం అధికారులు, డిఐఓ కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.



# దిశ దెశ లేని మున్సిపల్ పనులు: సామాన్యుల సతమతం

### సమన్వయం లేని శాఖలతో జనం బెంబేలు







శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ అధికారుల తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారింది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోకి ప్రధాన కాలువల మరమ్మత్తులను చేపట్టారు. నెల రోజుల క్రితం కమిషనర్ భవాని ప్రసాద్ ప్రభుత్వం శ్రీకాళహస్తిలోని అన్ని కాలువలను ఆధునీకరించుటకు రూ.32కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే ఈ నిధులుమాట ఎలా ఉన్నా ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికపై శ్రీకాళహస్తిలోని కూరగాయల మార్కెట్, ఎప్పుడూ రద్దీ ఉండే సినిమా వీధిలలో ఉన్న కాలువల్ని తొలగించారు. కొత్త కాలువల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికపై పనులు చేపట్టారు. కానీ బాగున్న కాలువలను తొలగించారు. కొత్త కాలువల నిర్మాణానికి హంగామా సృష్టించారు. అయితే మున్సిపాలిటి పనులు చేపట్టినపుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పనులు చేపట్టే సమయంలో కనీసం 'ట్రాపిక్ డైవర్షన్ బోర్డును' ఏర్పాటు చేయాలని కమిషనర్‌కే వినతులుఅందాయి. అయితే పనులు మంజూరు చేసి కాంట్రాక్టర్‌కు అప్పగించటమే తన బాధ్యతగా భావిస్తున్నారు. జనం ఏం కష్టాలు పడినా నష్టాలు పడినా నాకేంటి అన్నట్లు కమిషనర్ పరిస్థితి మారింది. ఇక ఇక్కడ పనులుజరుగుతున్నపుడు పోలీసు అధికారులు అయినా ఇక్కడ ట్రాపిక్ మళ్ళింపుకు చర్యలు తతీసుకోవాలి! అయితే ఆ శాఖ మాకేం సంబంధం అన్నట్లు వన్‌వేలో కూడా వాహనాలను వదలిపెడుతూ ప్రజలకు నానాఇబ్బందులు పెడుతున్నారు. ముఖ్యంగా సినిమా వీధి 20 అడుగుల రోడ్డు. ఇందులో మూడు అడుగులు బాగున్న కాలువలను బాగా పారేకాలువను తవ్వేసారు. దాంతో ఇక్కడ పరిస్థితి అనూహ్యంగా మారింది. ఈ మార్గంలో ఓ సినిమా థియేటర్ మరో వాల్ మార్టులు ఉన్నాయి. ఇక్కడ ద్విచక్రవాహనాలు పార్కింగ్‌కు ప్రజలుతిప్పలు పడుతున్నారు.

**సగం కాలువనుతవ్వి వదిలేశారు. . .**

మున్సిపల్ పరిధిలోని పాత నెల్లూరుబస్టాండులో ప్రధాన కాలువ వ్యర్థాలతో నిండిపోయినట్లు గుర్తించిన మున్సిపల్ అధికారి సాహసం చేసి పరిశుభ్రం చేయటానికి చర్యలు తీసుకున్నారు. సగం కాలువపై శ్లాబులనుతొలగించగా సుమారు 30 ట్రాక్టర్ల వ్యర్థాలు సిల్టు నిండి ఉన్నట్లు తొలగించారు. అయితే సగం వరకుమాత్రమే కాలువలపై శ్లాబులను ఆక్రమణలను తొలగించారు. మిగిలిన సంగం పది రోజులౌతున్నా పట్టించుకోక పోవటంతో వ్యాపారులు కుములుతున్నారు. సగం తొలగిస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. యుద్ధ ప్రాతిపదికపై చేపట్టిన పనులు సగంలో వదలి పెట్టి సినిమావీధి మీద పడ్డారు. ఈ విమర్శలు ఆరోపణలకు సంబంధించి వివరణ కోరటానికి ఇంజనీర్‌ను చరవాణిలో ప్రయత్నించగా ఆ అధికారి ఫోన్‌స్విచ్ ఆఫ్.

# పట్టభద్రుల కలల వేడుకకు ఎస్వీయూ ముస్తాబు

**జూన్ 10న యస్వీయూ స్నాతకోత్సవ మహోత్సవం**
**15 వేల మందికిపైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం**
**502 మందికి బంగారు పతకాలు..**
**260 మందికి ప్రత్యేక బహుమతులు**
**ఆరు స్నాతకోత్సవాలు.. ఒకే వేదికపై**
**గవర్నర్ సమక్షంలో ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు**



తిరుపతి విద్య, జూన్ 6 ప్రభాతవార్త

ఎస్వీయూలో ఈ నెల 10న 63వ నుంచి 68వ స్నాతకోత్సవాల వరకు సంయుక్తంగా నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తన ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్నాతకోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. యస్వీయూ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కూడా కార్యక్రమానికి ఆహ్వానించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల నేపథ్యంలో ఈ స్నాతకోత్సవం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. స్నాతకోత్సవ ఉపన్యాసకుడిగా (ఒరేటర్‌గా) భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు ఆచార్య అజయ్ కుమార్ సూద్ పాల్గొననున్నారని వెల్లడించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను విశ్వవిద్యాలయం గౌరవించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు ఆచార్య అజయ్ కుమార్ సూద్, భారత జాతీయ విజ్ఞాన అకాడమీ అధ్యక్షుడు, సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి. మాండే, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎం. ఎల్లలకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. ఈ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు బంగారు పతకాలు, ప్రత్యేక బహుమతులు అందుకోనున్నారు. మొత్తం 502 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 260 మంది ప్రత్యేక బహుమతులు స్వీకరించనున్నారని తెలిపారు. అలాగే 2,713 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా హాజరై డిగ్రీలు అందుకోనుండగా, 719 మంది హాజరు మినహాయింపు విధానంలో డిగ్రీలు పొందనున్నారు. మరో 12,141 మంది ముందస్తు విధానం ద్వారా తమ డిగ్రీలను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. స్నాతకోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉపకులపతి తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సమావేశంలో యస్వీయూ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, పరీక్షల డీన్ ఆచార్య సురేంద్రబాబు, నియంత్రణాధికారి డాక్టర్ రాజమాణిక్యం, మీడియా డీన్ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

కాణిపాకం, జూన్ 6 ప్రభాతవార్త:



రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. శనివారం కాణిపాకంలో ఐరాల, తవణంపల్లి మండలాలకు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులకు మన డబ్బు-మన లెక్క యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో సిఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. మహిళలు వ్యాపార సంస్థలను నెలకొల్పి డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు చేసి ఆర్థికంగా శక్తిమంతులుగా ఎదగాలని ఆయన సూచించారు. అలాగే మనడబ్బు-మనయాప్‌పై డ్వాక్రా సంఘాల సభ్యులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, కాణిపాకం దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, ఐరాల మండల టిడిపి అధ్యక్షుడు హరిబాబునాయుడు, డిఆర్‌డిఎ ఎఓ రవికుమార్, నియోజకర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎం.లత, ఎపిఎంలు, వెలుగు సిసిలు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు మేథా నిలయాలు

- పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు
- ముగిసిన సమ్మర్ క్యాంప్.. బహుమతులు పంపిణీ !!

కుప్పం, జూన్ 6 ప్రభాతవార్త



గ్రంథాలయాలు మేథా సంపత్తి నిలయాలు అని పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం కుప్పం గ్రంథాలయశాఖలో నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి శిక్షణ తీసుకుంటే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. అనంతరం గ్రంథాలయంకు మైక్, స్పీకర్‌కు తనవంతుగా పదివేల రూపాయల విరాళాన్ని అందించారు. అనంతరం శిక్షణ శిబిరంలో ప్రతిభ చూపిన పిల్లలకు బహుమతులను గ్రామీణ బ్యాంక్ శాంతిపురం మేనేజర్లు సింహాచలం, సురేష్, సవితల అధ్వర్యంలో అందజేశారు. స్థానిక సరస్వతి బుక్ స్టాల్ మంజు పిల్లలకు ప్రశంసాపత్రాలు, భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, లయన్స్‌క్లబ్ సభ్యులు సెల్వం, ప్రసాద్, మాజీ సర్పంచ్ వెంకటేష్, ప్రిన్సిపాల్ ఈశ్వర్, గ్రంథాలయ అధికారి సత్యవాణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనతోనే మలేరియా నివారణ

- పిహెచ్‌సి డాక్టర్ సుభాష్ రాజా

కుప్పం, జూన్ 6 ప్రభాతవార్త



దోమల నిర్మూలనతోనే మలేరియా నివారణ సాధ్యమవుతుందని కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సుభాష్ రాజా పేర్కొన్నారు. శనివారం మిట్టపల్లి గ్రామంలో మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల చుట్టుపక్కల ఎలాంటి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. అలాగే కాలువలు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే దోమలు వృద్ధి చెందవన్నారు. తద్వారా మలేరియాను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ముత్తుకుమార్, మోహన, జయశ్రీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణకు యత్నిస్తున్నారు... న్యాయం చేయండి సారూ !!

కుప్పం, జూన్ 6 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం కోటచెంబగిరి గ్రామం వద్ద తమ భూమిని కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని తమకు న్యాయం చేయాలని నారాయణప్ప, సరస్వతి, హారతి కోరారు. ఈసందర్భంగా హారతి మాట్లాడుతూ 2007సం॥లో అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తన తల్లి సరస్వతి పేరిట భూపంపిణీ కార్యక్రమంలో భూమి కేటాయించారన్నారు. అయితే తమ భూమిని ఆక్రమించాలని కొంతమంది బెదిరింపులకు గురి చేస్తూ ఆ భూమి తమకు చెందుతుందని పేర్కొంటున్నారన్నారు. రెవెన్యూ అధికారులకు తాము ఫిర్యాదు చేయగా ఆ భూమి సర్వే చేసి తమకే చెందుతుందని పేర్కొన్నారని భూమికి సంబంధించి రికార్డులు తమ వద్ద పకాగ్గా ఉన్నాయన్నారు. భూమి ఆక్రమించేందుకై తమపై దాడులు చేసి బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నేడు కుప్పం నేతలతో సిఎం చంద్రబాబు సమావేశం

కుప్పం, జూన్ 6 ప్రభాతవార్త



కుప్పం తెలుగుదేశం పార్టీ నేతలతో సిఎం చంద్రబాబునాయుడు ఆదివారం సమావేశం నిర్వహించనున్నారు. ఉండవల్లిలో సిఎం స్వగృహంలో ఈ సమావేశం జరుగుతుంది. ముఖ్యమంత్రి నుంచి పిలుపు రావడంతో శనివారం కుప్పం నియోజకవర్గంలోని క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కడ సభ్యులు అమరావతికి బయలుదేరారు.

## ఉపాధిహామీ పథకంలో 6.67కోట్లు చెల్లింపు

శాంతిపురం, జూన్ 6 ప్రభాతవార్త



మండలంలో ఉపాధిహామీ కూలీలకు గతేడాది చేపట్టిన పనులకు సంబంధించి 6.67కోట్ల నిధులు బ్యాంకు, వెండరు ఖాతాలకు జమ చేసినట్లు ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ తెలిపారు. శనివారం కడపల్లి పంచాయతీ పోదూరు వద్ద జలధార ఫీడర్ చానల్ పనులను ఆయన తనిఖీ చేశారు. మండలంలో జలధార కార్యక్రమం కింద 43 పనులకు 2.28కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈపనులన్నీ ఈనెల 15లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ఇంకా 60పనులకు గాను 62లక్షలు జమ కావాల్సి ఉందన్నారు. లబ్దిదారులు తమ ఖాతాలకు నగదు జమ కాకుండా ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి అంజద్ బాషా, ఎఫ్ఎ బాలకృష్ణ పాల్గొన్నారు

## ఘనంగా ఊరి గంగమ్మ జాతర

శాంతిపురం, జూన్ 6 ప్రభాతవార్త



మండలంలోని కోటగడ్డ గ్రామంలో వెలసిన శ్రీ ఊరిగంగమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. శనివారం జాతరలో భాగంగా పచ్చిగెరిగ ఊరేగింపు, అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు చేపట్టారు. పెద్ద ఎత్తున అన్నదానం జరిపారు. మొక్కులు కలిగిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు కాశీనాథ్, గురుస్వామి పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం

వి.కోట, జూన్ 6 ప్రభాతవార్త:



వి.కోట శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందజేశారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా పిల్లలకు కథల పుస్తకాల పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, క్యారమ్స్ వంటి విద్యా, వినోద కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షులు డా.వి. రఘుపతి, డా.కె.యం.గౌస్ పీర్ మరియు జి కె దామోదర్ రిటైర్డ్ ఎంప్లాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రేపటి నుండి సువార్త ఉజ్జీవ సభలు

చిత్తూరుహెల్త్, జూన్ 6 ప్రభాతవార్త:

చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీ బిటీ కాంపౌండ్‌లో సోమవారం నుండి 10వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు అశీర్వాద సువార్త ఉజ్జీవ సభలు క్రైస్ట్ విజన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరుగుతాయని క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు తంగరాజ్, వైస్ ప్రెసిడెంట్ సాంసన్, పాస్టర్లు జాషువా, విజయ్, చిన్ని, శరత్, డేవిడ్, బిజీ పాల్, ప్రభాకర్, సత్యరాజ్, కిరణ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పరిసర ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.

## వరి నూర్పిడి వాహనం ఢీకొని యువకుడు మృతి

బంగారుపాళ్యం, జూన్ 6 ప్రభాతవార్త:



చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి శేషాపురం గ్రామం వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బంగారుపాళ్యం బిసీ కాలనీకి చెందిన జయశంకర్‌రెడ్డి(40) ద్విచక్రవాహనంలో వెళ్తుండగా వరి నూర్పిడి వాహనం ఢీకొంది. జయశంకర్‌రెడ్డి చిత్తూరుకు వెళ్తుండగా వరి నూర్పిడి వాహనం చిత్తూరు వైపు ఎదురుగా వస్తూ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జయశంకర్‌రెడ్డి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఇతను బంగారుపాళ్యంకు చెందిన నాగరాజురెడ్డి వద్ద దినసరి కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య రోజారాణి, పిల్లలు రవితేజ, భార్గవ్‌లు వున్నారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గల్లా జయదేవ్‌ను కలిసిన ఐరాల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు

తవణంపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:



అమరరాజా కంపెనీల అధినేత, మాజీ ఎంపి గల్లా జయదేవ్‌ను ఐరాల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు శనివారం మండలంలోని దిగువమాఘంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అమరరాజా ఫౌండేషన్ ద్వారా సుమారు రూ.1.80 కోట్లతో ఐరాల ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు కె.సీతాపతినాయుడు, ఉపాధ్యక్షులు ఎవి రాజేష్, ఎఎంసి ఛైర్మన్ మహబూబ్‌భాషాలతో పాటు సంఘ సభ్యులు జయదేవ్‌ను కలిసి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి రమేష్‌భాబు, కార్యవర్గ సభ్యులు హరినాధ్‌గుప్తా, త్యాగరాజులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం రుచికర భోజనం

యాదమరి, జూన్ 6 ప్రభాతవార్త:



పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ మెను ప్రకారం రుచికరమైన వం టలు తయారు చేసి విద్యార్థులకు అందించాలని ఎంపిడిఓ పెంచల వీరేంద్ర అన్నారు. యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, మహబూబ్‌భాషాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు, సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పెంచల వీరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. విద్యార్థులకు ప్రతి రోజు ఎలాంటి భోజనం పెట్టాలనే విషయంను సైతం ముందుగానే ప్రభుత్వం స్పష్టమైన మెను ఇచ్చి వుండటంతో ఆ మేరకు ప్రతి పాఠశాలలో నిర్వాహకులు భోజనంను వండి విద్యార్థులకు అందించాలన్నారు. ఎంఇఓలు మహబూబ్‌భాషా, ప్రసాద్‌లు మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరును పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండల, జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు చేస్తారని, వంట నిర్వాహకులు పక్కాగా మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు వంటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. బుడితిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల, పత్రపల్లి ప్రాథమిక పాఠశాల, యాదమరి పాఠశాలలు వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ చంద్ర, ఉపాధ్యాయులు రెహానా, నాగభూషణం, సిఆర్‌ఎంటిలు, పిటిఐలు, ఎంఇఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9న కుప్పం మండల మీట్

కుప్పం, జూన్ 6 ప్రభాతవార్త

కుప్పం మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 9వతేది కుప్పం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సమావేశంకు ఎంపిటిసి సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## మొక్కలే జీవకోటికి ప్రాణరక్ష

చిత్తూరురూరల్, జూన్ 6 ప్రభాతవార్త:



మొక్కలే జీవకోటికి ప్రాణరక్ష అని, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని తెలుగుదేశం పార్టీ 32వ డివిజన్ అధ్యక్షురాలు, జాతీయ బిసి సంక్షేమసంఘ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి, టిడిపి పార్లమెంట్ మాజీ కార్యదర్శి, 32వ డివిజన్ ఇన్‌ఛార్జీ బెల్లం సతీష్‌లు పేర్కొన్నారు. శనివారం జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా చిత్తూరుశాసనసభ్యులు గురజాల జగన్‌మోహన్, నగరపాలక సంస్థ కమీషనర్ నరసింహప్రసాద్ సూచనల మేరకు సచివాలయ సిబ్బందితో కలసి నూతన వినాయకదేవాలయం పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు విధిగా పాటించి పర్యావరణం కాపాడడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటుసచివాలయఅడ్మిన్‌కార్యదర్శియోగేశ్వర్, శానిటేషన్ సిబ్బంది దేవేంద్ర, దేవా తదితరులు పాల్గొన్నారు.

## జీవహింస మానండి - ఆరోగ్యంగా జీవించండి

- అడిషినల్ ఎస్పీ రాజశేఖర్‌రాజు

చిత్తూరురూరల్, జూన్ 6 ప్రభాతవార్త:



జీవహింసను విడనాడి శాఖాహారం స్వీకరించడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అడిషినల్ ఎస్పీ రాజశేఖర్‌రాజు పేర్కొన్నారు. శనివారం చిత్తూరుపట్టణం, సంతపేట ఇందిరానగర్‌లోని లిటిల్‌రోస్‌గ్లోబల్ స్కూల్ నిర్వాహకులు గ్లోబల్ స్పిరిచువల్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహించిన శాఖాహార ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే వివిధ జిల్లాలనుంచి హాజరైన శాఖాహారప్రియులు మూగ జీవుల రక్షణే మానవాళి రక్షణ అంటూ ర్యాలీ చేపట్టారు. ఈ శాఖాహార ర్యాలీ ఇందిరానగర్ లిటిల్‌రోస్ గ్లోబల్ స్కూల్ నుంచి ప్రారంభమై గాంధీరోడ్డు, ప్రకాశంహైరోడ్డు, పిసిఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్, చర్చివీధి, మార్కెట్ చౌక్, బజారువీధి మీదుగా పాఠశాల వరకు సాగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి సుమారు 200మందికి పైగా శాఖాహారప్రియులు, శాఖాహార ప్రచార రథాలు, హైదరాబాదునుంచి ఆచార్య శ్రీనివాస్, లిటిల్‌రోస్ స్కూల్ అధినేత డా.గోపాలక్రిష్ణమూర్తి, డైరెక్టరు రాధికగోపాలక్రిష్ణమూర్తి, విద్యార్థులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

చిత్తూరురూరల్, జూన్ 6 ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం జూన్6వ తేదీతో విజయవంతంగా ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురవారెడ్డితో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి సునీల్‌చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటేష్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, పజిల్స్, చెస్, క్యారమ్‌బోర్డు, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతల కు మెడల్స్, ప్రశంసాపత్రములను అందజేసారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శర్మ, గ్రంథాలయ అధికారిణి లావణ్య, రిసోర్స్‌పర్సన్స్, గ్రంథాలయ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు లలితమ్మ, గజేంద్రబాబు, విజయ్‌కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

రామకుప్పం, జూన్ 6 ప్రభాతవార్త

స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజనీకుమార్ తెలిపారు. 5 తరగతి కి ఎస్సిలకు 47, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్సీలకు 12, బిసిలకు 1, బైపిసిలో ఎస్సీలకు 14, బీసీలకు 2, ఒసిలకు 1 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. గురుకుల పాఠశాలలో చేరాలనుకున్న విద్యార్థులు రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అర్హత కలిగిన వారికి సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సీఎంను కలిసిన టిడిపి నేతలు

రామకుప్పం, జూన్ 6 ప్రభాతవార్త



మండలంలోని గొరివిమాకులపల్లి పంచాయతీలోని టిడిపి నేతలు సీఎం చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం రాష్ట్ర రాజధాని అమరావతిలో కలిసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో శిథిలావ స్థితి సుందరీకరణ చేయాలన్నారు. హంద్రీనీవా నీటిని బందార్లపల్లి మీదుగా గొరివిమాకులపల్లి, పల్లి కుప్పం, పంద్యాల మడుగు ప్రాంతంలోని సుమారు 25 చిన్న ,పెద్ద చెరువులకు సాగు, త్రాగునీటిని సమస్య తీర్చాలన్నారు. సింగల్ విండో బ్యాంకు కు గదులు నిర్మాణం రైతులకు ఇచ్చే రుణ పరిమితిని పెంచేందుకు, పాలనపరమైన అనుమతులు ఇవ్వాలన్నారు. దీంతో సీఎం సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, సోమప్ప, బూత్ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసిల్దారును సన్మానించిన కూటమి నేతలు

రామకుప్పం, జూన్ 6 ప్రభాతవార్త



మండల తహసిల్దార్ కౌలేష్ ను కూటమి నేతలు ఘనంగా సన్మానించారు. శనివా రం రెవెన్యూ కార్యాలయంలో ఆయనకు పూలమాలలు , శాలువాలు తప్పి అభినందించారు. మండల ఇన్చార్జ తహసిల్దారు ఉన్న ఆయనను జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ పదోన్నతి పైన పర్మనెంట్ తహసిల్దార్ గా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కూటమి నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామ్మూర్తి, నరసింహులు, జయశంకర్, రవి రెడ్డి, రఘు, బాలురాజు, అవినాష్, ఆదిల్, మహేంద్ర, అల్లిశీన, సత్తి, రామలింగారెడ్డి, మురళి, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుపురి దేవస్థానంలో నేడు మండల అభిషేకం

పలమనేరు, జూన్ 6 ప్రభాతవార్త:



పలమనేరు శివార్లలోని మనా ్నరునాయనిపల్లె విష్ణుపురి దేవస్థానం ఆవరణలో వెలసిన నిర్వణ వేదనారాయణస్వామి గుడి వద్ద ఈ నెల 7న మండల అభిషేకం వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నూతనంగా నిర్మించి ప్రతిష్ట చేసిన రుక్మిణీ సమేత పాండురంగస్వామి దేవాలయం మండల కాలం పూర్తి కావడంతో ఈ నెల 7న ఉదయం 7:30 గంటలకు గణపతిపూజ, వాస్తుపూజ, రక్షాబంధన్, శుద్ధి పుణ్యాహవచనం, కలశస్థాపన, ఆరాధన, ప్రధాన నవగ్రహ అష్టాక్షరి హోమం, శాంతిహోమం, మహాపూర్ణాహుతి, పంచామృతాభిషేకం, కుంభాభిషేకం అలంకారసేవ, ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటలకు భక్తులకు అల్పాహారం, 11 గంటలకు రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణోత్సవం, అష్టావధాన సేవ, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న వారికి పూజలు చేసిన ఫలితం ప్రాపిస్తుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# థైరాయిడ్ నిర్ధారణలో సమగ్ర విధానం

## -ఏఐఎంఎస్ఆర్ 'థైరాయిడ్ ఇన్ ఫోకస్' సదస్సులో వైద్య నిపుణులు



చిత్తూరుహెల్త్, జూన్ 6 ప్రభాతవార్త: జీవనశైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో థైరాయిడ్ వ్యాధులు ఆందోళనకరంగా వున్నాయని, వీటి నిర్ధారణకు సకాలంలో పరీక్షలు, చికిత్సలో బహుళవిభాగాల సమన్వయం అవసరమని వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. ఏఐఎంఎస్ఆర్ పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన థైరాయిడ్ ఇన్ ఫోకస్ సదస్సును అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్‌భట్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వైద్యరంగంలో నూతన సాంకేతికతలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని, వాటిని వైద్యులు ఎప్పటికప్పుడు నేర్చుకోవాల్సిన అవసరం వుందన్నారు. థైరాయిడ్ సంబంధిత వ్యాధులు ప్రస్తుతం మహిళల్లోనే కాకుండా అన్ని వయస్సుల వారిలో పెరుగుతున్న నేపథ్యంలో సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్స అత్యవసరమన్నారు. ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వివిధ అంశాలపై ఉపన్యాసాలు అందించారు. శ్రీచరిత్ ఆసుపత్రుల కన్సల్టెంట్, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కావ్య జొన్నలగడ్డ, తిరుపతి ఎస్వీఐఎంఎస్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, ఎస్వీఐఎంఎస్ పాథాలజీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి, బెంగళూరు ఎంవీజే మెడికల్ కళాశాల, పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజా పార్థిబన్ ఎస్ఆర్, కేఎంసీ మణిపాల్ శస్త్ర చికిత్స విభాగ ప్రొఫెసర్ డాక్టర్ రాజగోపాల్ కె షెనోయ్, కుప్పం పిఇఎస్ ఐఎంఎస్ఆర్ పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎఎస్ రామస్వామి, అపోలో ఆసుపత్రుల సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వెంకట కార్తికేయన్ సి, థైరాయిడ్ వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో తాజా పరిణామాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్(అకడమిక్స్) డాక్టర్ రమ్య రామకృష్ణన్, పాథాలజీ విభాగాధిపతి, సదస్సు ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ పి.విజయకుమార్, సదస్సు నిర్వాహణ కార్యదర్శి, పాథాలజీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ భవదీప్‌కుమార్ రెడ్డి, వైద్యులు, అధ్యాపకులు, పిజీ విద్యార్థులు, ఇంటర్న్ వైద్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫారెస్టు భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**సత్యవేడు, జూన్ 6 ప్రభాతవార్త:**
కల్కి ఆశ్రమం పేరుతో ప్రభుత్వ భూములను ఫారెస్టు భూములను చట్ట వ్యతిరేకంగా ఆక్రమించుకున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. సత్యవేడు మండలంలో జూన్ 14వ తేదీ జరిగే ప్రజా సంఘాల ఐక్యవేదిక సభను జయప్రదం చేయాలని, భారత కార్మిక సమాఖ్య ఐఎఫ్‌టీయూ అఖిలభారత రైతు కూలి సంఘం అలికమ్స్ అరుణోదయ డప్పు కళాకారుల సంఘం సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక సత్యవేడు మండలంలోనఇ బేరిశెట్టి కల్యాణ మండపంలో ఉదయం 11 గంటలకు ప్రజా సంఘాల ఐక్యవేదిక ముఖ్య కార్యకర్తల సమావేశం దేశాండి అరుణాచలం అధ్యక్షతన జరిగింది. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పాటూరి వెంకటరత్నం మాట్లాడుతూ దళితులు, గిరిజనులు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని కొంత భూమి సాగు చేసుకుంటుంటే రెవెన్యూ అధికారులు స్పందించి భూ పట్టాలు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గండ్లూరు భారతి, జిల్లా నాయకురాలు శోభ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాణి, లక్ష్మి, కళ, పీడీ ఎస్‌యూ నాయకులు నరసింహులు, నాగలాపురం ఐఎఫ్‌టీయూ నాయకులు మురుగేష్, దక్షిణామూర్తి, దినమని, ఆశ వర్కర్ జయ,పలణిమ్మ, పిచ్చాటూరు మండల నాయకుడు మురుగన్, వరదయ్యపాళెం నాయకులు ప్రకాష్ మోహన్,సత్యవేడు మండల నాయకులు సుబ్బరామయ్య, తిరుమల, రత్నయ్య, డప్పు కళాకారుల సంఘం నాయకులకుమార్, వెంకటేష్‌కుమార్, పన్నీర్, మహిళా సంఘంనాయకులు గోవిందమ్మ, లత, జమున తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి అంగన్‌వాడీ భవనాల నిర్మాణంకు 53 లక్షలు మంజూరు

**విజయపురం, జూన్ 6 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో చిన్న పిల్లలు ఇబ్బందులు పడేవారు. దీంతో ఆయా గ్రామస్తులు, చిన్న పిల్లల తల్లిదండ్రులు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించి ప్రభుత్వం నుంచి 53 లక్షలు మంజూరు చేయించారు. ఇందులో భాగంగా మండలంలోని ఎల్లసముద్రం ఎస్టీ కాలనీ అంగన్‌వాడీకి 5 లక్షలు, విజయపురంకు 17 లక్షలు, నారపరాజు కండ్రిగకు 18 లక్షలు, మహారాజుపురంకు 8 లక్షలు, జంబాడకు 5 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభించి అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మండల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే దాస్ జయంతి సందర్భంగా అన్న క్యాంటీన్‌లో అన్నదానం

**సత్యవేడు, జూన్ 6 ప్రభాతవార్త:**



సత్యవేడు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ఎంపీగా సేవలందించిన స్వర్గీయ దాస్ నేడు ఆదివారం 105వ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా అన్న క్యాంటిన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాస్ కుమారుడు భాస్కర్ దాస్‌బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్రాంత సీనియర్ బ్యాంకు మేనేజర్ సౌజన్యంతో ఏపీ అభ్యుదయ దేవాంగ సేవా సంఘ గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన క్యాంటిన్‌లో శనివారం ఉదయం 350 మందికి అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనం వడ్డించారు. ఈ క్రమంలో స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, సత్యవేడు పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు కృష్ణయ్య యాదవ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శివయ్య తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దాస్‌మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా, తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) చైర్మన్‌గా విశేష సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. కార్యక్రమంలో ఏపీ దేవాంగ అభ్యుదయసేవా సంఘం కో-కన్వీనర్ జక్కుల శివానందం, రాష్ట్ర ప్రతినిధి బండారు వినోద్, రాష్ట్ర ప్రతినిధి పడవల ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

**చిన్నగొట్టిగల్లు, జూన్ 6 ప్రభాతవార్త:**



చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ పంచాయతీ పరిధిలోని మల్లెలవాండ్లపల్లి ఎస్టీ కాలనీలో మోటార్ పాడైపోవడంతో వారం రోజులుగా తాగునీటి సమస్య నెలకొంది. నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ సర్పంచ్ విజయ్, వైఎస్ఆర్సీపి గ్రామ అధ్యక్షుడు సుధాకర్, మాజీ ఎంపీటీసీ గిరి సమన్వయంతో నీటి ట్యాంకర్ ద్వారా కాలనీ ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మోటార్ మరమ్మతులు పూర్తయ్యే వరకు తాగునీటి సరఫరా కొనసాగించాలని గ్రామస్తులు కోరారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

**వడమాలపేట, జూన్ 6 ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కార్యకర్తలకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం వడమాలపేట మండలం లోని తడుకు ఆర్ఎస్ హైస్కూలులో శనివారంజరిగింది. 6 సంవత్సరాల లోపు వయసు పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యలపై ప్రభుత్వం నిర్వహించిన నవ చేతన ఏఐ ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ వెన్నెల సాహితీ, బర్త్ డెఫిషన్సీ, డిసైబిలిటీ, డెవలప్‌మెంట్, డీస్సెస్ వివరణ, చిన్న వయసులో డీసిజేస్‌ని తెలుసుకోగలిగి వాళ్ళకి సరైన టైంకి హెల్త్ చెకప్ చేసి ట్రీట్‌మెంట్ ద్వారా పిల్లలకు ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్ గీతాంజలి మాట్లాడుతూ నవచేత యాప్‌గురించి 9 బాండ్స్, తొలి ఆరు సంవత్సరాలు ప్రముఖంగా మొదటి వెయ్యి రోజులు జీవితాన్ని మలిచే దశ, నవ చేతన ద్వారా అభివృద్ధిలో వెనుకబాటు సూచలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం లభిస్తుందని,దీని వలన పిల్లల అభివృద్ధి ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. ఇన్‌చార్జి సీడీపీవో సంధ్య,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పర్యావరణంపై అవగాహన

**వడమాలపేట, జూన్ 6 ప్రభాతవార్త:**
స్నేహ బాలల సంఘం పిల్లలకు పర్యావరణంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. రేణిగుంట మండలం చైతన్యపురం గ్రామంలో చైల్డ్ రైట్స్ అండ్‌యూ వారి సహకారంతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన కల్పించారు. వాతావరణం కాలుష్యం నివారణ,ప్లాస్టిక్ వాడకం తగ్గించడం రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత నివారణకు మొక్కలు నాటడం ఉన్న చెట్లు కాపాడుకోవడం పర్యావరణం సమతుల్యం చేసుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రగతి సంస్థ రేణిగుంట మండల కో-ఆర్డినేటర్ జయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి వద్ద చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతపై పిల్లలచేత వివిధ రకాలడ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు మల్లీశ్వరి, సహాయకురాలు వనజ, ప్రగతి సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పలాయగుంటలో ఘనంగా గ్రామోత్సవం

**వడమాలపేట, జూన్ 6 ప్రభాతవార్త:**



అప్పలాయగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి శనివారం సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా జరిగింది. శనివారం వేకువజామున సుప్రభాతసేవలో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఉభయ దేవేరులతో పాటు స్వామివారి ఉత్సవమూర్తులను ఊయాలలో కొలువుదీర్చారు. గంటపాటు సిద్విలాసంగా ఊయల లూగుతూ శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడా వీధుల విహారానికి వెళ్లారు. భక్తులు ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కెవీబీపురం తహసీల్దార్‌గా పొన్నాలు

**కేవీబీ పురం, జూన్ 6 ప్రభాతవార్త:**



చిట్వేల్ మండలం నుంచి బదిలీపై కేవీబీ పురం తహసీల్దార్‌గా పొన్నాలు బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు కేవీబీ పురం తహసీల్దార్‌గా పని చేస్తున్న తనూజ ప్రమోషన్‌పై చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంకు తహసీల్దార్‌గా వెళ్లినట్టు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సేవలు అందించడంలో తమవంతు కృషిచేస్తానని, ప్రజలు నేరుగా తమ సమస్యలను కార్యాలయానికి వచ్చి అర్జీ రూపంలో సమర్పిస్తే వాటిని పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్, ఏఎస్‌వో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్‌వోలు, సర్వేయర్లు, తదితరులు తహసీల్దార్‌కు స్వాగతం పలికారు.

## కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం

**కేవీబీ పురం, జూన్ 6 ప్రభాతవార్త:**



కిషోర వికాసం కార్యక్రమాన్ని సీడీపీవో సౌభాగ్యమ్మ ఆదేశాల మేరకు మండలంలోని ఆదరం పంచాయతీ ఆదరం గిరిజన కాలనీలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్‌వైజర్ రాజేశ్వరి, కల్పలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కిషోర బాలికలకు ఆరోగ్యం, విద్య, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఐవీఆర్ కాల్స్ సేవల ప్రాముఖ్యత, వాటి ద్వారా పొందగల సమాచారంపై వివరించారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అభివృద్ధికి దోహదపడే సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి, బాలికలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

– సీఐటీయూ నిరసన

**కేవీబీ పురం, జూన్ 6 ప్రభాతవార్త:**



మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కేవీబీ పురం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి మధ్యాహ్నం భోజన కార్మికులు ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తుంటే ప్రభుత్వం వారి దగ్గర పెట్టి చాకిరీ చేసుకుంటున్నదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి వారికి నెలకు 10 వేలు వేతనం చెల్లించి మెను ప్రకారం నిత్యావసర ధరలు పెరిగినందున విద్యార్థుల వంట ఖర్చులకు మొత్తాన్ని కూడా పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్యాస్ ధరలు, పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగినందుకు నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్న సందర్భంగా వారికి ఇస్తున్న మొత్తాన్ని కూడా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సుపై అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ

**విజయపురం, జూన్ 6 ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి లోపాలను గుర్తిం చేందుకు కృత్రిమ మేధస్సు వినియో గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఐసీడీఎస్ నగరి ప్రాజెక్టు అధికారి ఇందిరాప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని పన్నూరు జడ్పీ హైస్కూలులో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఐసీడీఎస్ నగరి ప్రాజెక్టు అధికారి ఇందిరాప్రియదర్శిని పాల్గొని మాట్లాడుతూ గర్భవతులు, చిన్న పిల్లలు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై అవగాహనకల్పించారు. విజయపురం పీహెచ్‌సీ డాక్టర్ విష్ణుప్రియ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల, మానసికంగా శారీరకంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మి, శ్యామల, పలువురు అంగన్‌వాడీ వర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయపురం తహసీల్దార్‌గా ముని శైలజ బాధ్యతలు స్వీకరణ

**విజయపురం, జూన్ 6 ప్రభాతవార్త:**



విజయపురం మండల తహసీ ల్దార్‌గా మునిశైలజ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ కిరణ్ బదిలీపై పాకాల మండలం వెళ్ళడంతో ఆ స్థానంలో నగరి ఆర్డీవో కార్యాలయంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న ముని శైలజ కలెక్టర్ ఆదేశాల మేరకు విజయపురం తహసీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అశ్రఫ్ అలీషా, ఆర్ఎస్‌డీటీ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ మార్కండేయ, ఎంఆర్ఐ తేజస్విని, వీఆర్‌వోలు, కార్యాలయ సిబ్బంది ఆమెకు సాధారణంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ద్రవిడ వర్సిటీ పిఆర్వోగా డాక్టర్ హరికృష్ణ

**కుప్పం, జూన్ 6 ప్రభాతవార్త**



ద్రవిడ విశ్వవిద్యాలయం ప్రజాసంబంధాల అధికారిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణను నియమిస్తూ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మల్లయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయనకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య కిరణ్ కుమార్, ఫైనాన్స్ అధికారి డాక్టర్ పళని పాల్గొన్నారు.

# జనవాణికి 54 వినతులు

## సమస్యల పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి విద్య, జూన్ 6 ప్రభాతవార్త**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడమే జనవాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించారు.మొత్తం 54 వినతులు అందగా, వాటిలో అత్యధికంగా రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్, గృహనిర్మాణం, టీటీడీ, ఆరోగ్యం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అందిన వినతుల్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు 2, సహాయ కమిషనర్‌కు 12, ఎస్‌ఈకి 12, ప్రణాళిక విభాగానికి 4, ఆరోగ్య శాఖకు 3, హౌసింగ్ శాఖకు 7, టీటీడీకి 7, తహసీల్దార్‌కు 3, కలెక్టర్‌కు 1, వెటర్నరీ జాయింట్ డైరెక్టర్‌కు 1, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు 1, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు 1, నారాయణ విద్యాసంస్థల ఏజీఎంకు 1 వినతిపత్రం వచ్చినట్లు వెల్లడించారు.వినతులను శాఖల వారీగా వర్గీకరించి సంబంధిత అధికారులకు పంపించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలను ఒకే వేదికపై స్వీకరించి పరిష్కార మార్గం చూపేందుకు జనవాణి ఉపయోగపడుతోందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిపై అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించినట్లు చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడబోమని, ప్రతి అర్జీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆర్‌ఓ రవి, డీఈ మహేష్, ఎస్పీడీసీఎల్ ఏఈ ఉమాపతి, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## భక్తులు, ప్రజలు రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధం మరింత మెరుగ్గా చేపట్టండి

కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి



**తిరుపతి కార్పొరేషన్, జూన్ 6 ప్రభాతవార్త:**
నగరంలో ప్రధాన కూడళ్ళు, భక్తులు, ప్రజల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధం మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా శుక్రవారం ఉదయం రైల్వేస్టేషన్, ఎస్.వి. నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. దుకాణాల వద్ద, అపార్ట్మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్ ల వద్ద చెత్త కుప్పలు ఎక్కువగా ఉంటున్నాయన తెలిపారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతి దుకాణం వద్ద చెత్త కుండీలు ఏర్పాటు చేసుకుని తడి, పొడి చెత్త వేరు చేసి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. మనల్ని అనారోగ్యం పాలు చేస్తున్న ప్లాస్టిక్ కవర్లు వంటివి వినియోగించరాదని, వినియోగిస్తే జరిమానాలు విధిస్తామని దుకాణదారులను హెచ్చరించారు. కాలువల్లో ఉన్న చెత్త, మట్టి శుభ్రం చేసి మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని ఇంజినీరింగ్, పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లలిత, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, స్వర్ణవార్డు సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## మైనార్టీలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

-సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తా : మైనార్టీ అధ్యక్షుడు కరమల్ల వల్లీ

**తిరుపతిరూరల్, జూన్ 6 ప్రభాతవార్త:**



చంద్రగిరి నియోజకవర్గం మైనారిటీల అభివృద్ధి...సంక్షేమమే ప్రధాన లక్ష్యమని వైయస్సార్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు కరమల్ల వల్లీ స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంతో పాటు మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తామని ఆయన పేర్కొన్నారు. శనివారం తాడేపల్లిలో వైసిపి మైనారిటీ సమావేశంలో పాల్గొన్న కరమల్ల వల్లీ పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, మైనారిటీల అభ్యున్నతి కార్యక్రమాలపై చర్చించినట్లు వెల్లడించారు. మైనారిటీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీలకు భరోసా కల్పించే పార్టీగా వైయస్సార్‌సిపి నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. తనకు మైనారిటీ బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వేసవి విజ్ఞాన తరగతులు జ్ఞాన సముపార్జనకు దోహదం

ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి

**చంద్రగిరి, జూన్ 6 ప్రభాతవార్త:**



ఉచిత వేసవి విజ్ఞాన తరగతులు విద్యారులలో జ్ఞాన సముపార్జనకు దోహదపడినట్లు ఆర్‌సి పురం మండలం, కెకెవి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. స్థానిక పాతపేటలోని గ్రంథాలయంలో శనివారం ఉచిత వేసవి విజ్ఞాన తరగతులు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యం పుస్తక పఠనం చేయడం అలవరుచుకోవాలని అన్నారు. మేధోసంపత్తి, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీష్ గ్రామర్‌లో సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వేసవి సెలవులు ఉపయోగపడినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన బుక్స్ చదవడం, కథలు చెప్పడం, చెస్, క్యారమ్స్, లుడో, డ్యాన్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రెడ్డెమ్మ, సిబ్బంది రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై "దేవేరులతో శ్రీనివాసుడు"

**చంద్రగిరి, జూన్ 6 ప్రభాతవార్త:**



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీనివాసుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భకులను అనుగ్రహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, సిబ్బంది సుబ్రమణ్యం, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీ వసోట యల్లమ్మ ఆలయంలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్

భక్తులకు అన్న ప్రసాద సేవా సంఘం వితరణ
టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి

**చంద్రగిరి, జూన్ 6 ప్రభాతవార్త:**



శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ వసోట యల్లమ్మ ఆలయంలో భక్తులకు సురక్షిత మంచినీటిని అందించేందుకై "అన్న ప్రసాద సేవా సంఘం" ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ స దర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద సేవా సంఘం చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతరాజ చంద్రశేఖర్, పూల కుమారస్వామి, జానకి మునిరాజ, పూల సురేష్, మద్దూరు సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం, పూల నిరంజన్, వై.కుమార్, టి.బాబు, మబ్బు గోపాల్, కల్లూరు నాగవెంకటరమణ, ఎం.గురునాథ్, టి.చంద్రయ్య, మద్దూరు మునిరత్నం, కిషోర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా...యువతకు ఉద్యోగాల సాధనే లక్ష్యం

-ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతిరూరల్,జూన్ 6 ప్రభాతవార్త:**



యువతకు ఉద్యోగాల రూపకల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. శనివారం తిరుపతి రూరల్ రఘునాథ్ రిసార్ట్స్‌లో శనివారం జాబ్ మేళా పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, నిరుద్యోగ సమస్య పెరిగిందని విమర్శించారు. పరిశ్రమలను ప్రోత్సహించాల్సింది పోయి, పక్క రాష్ట్రాలకు తరలించారని ఆరోపించారు. నాడు యువగళంలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలను నేడు జాబ్ మేళాల రూపంలో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాల కల్పించి వారి కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. హెచ్ ఫాక్స్‌కాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో పలువురు అభ్యర్థులు ఎంపికై ఉద్యోగ అవకాశాలు పొందారు. ఎంపికైనవారికి ఎమ్మెల్యే స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో ఐటి కంపెనీలు రానున్నాయని, ఉద్యోగం చిన్నదైని ఆత్మస్థైర్యంతో పని చేయాలని యువకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వరయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలి....

### వైసిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ...




ఓబులవారిపల్లి, 6 జూన్ ప్రభాతవార్త

రాష్ట్ర మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ పేర్కొన్నారు. శనివారం విజయవాడ తాడేపల్లి వైయస్సార్ పార్టీ కార్యాలయంలో జరిగిన వైసిపి పార్టీ కోఆర్డినేటర్ సభ్యుల రామకృష్ణ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ బాషా వారి నేపథ్యంలో ఘనంగా మైనార్టీ లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని అన్ని విధాల వైసిపి పార్టీ మైనార్టీలకు వారి అభివృద్ధికి వారి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందని వైసిపి పార్టీలోని ఆ ప్రభుత్వంలోని అన్ని విధాల మైనార్టీలకు మేలు జరిగిందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో బడి పిలుస్తుంది కార్యక్రమం

పుల్లంపేట, జూన్ 6 ప్రభాతవార్త :



బడి పిలుస్తుంది కార్యక్రమం స్థానిక ఎస్‌బివిడి సభ జూనియర్ కళాశాలలో మండల విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు శాసనసభ్యుడు అరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన బడి పిలుస్తుంది కార్యక్రమం విజయవంతమైంది అన్నారు ముఖ్యంగా ఎవరైతే బడికి రాకుండా ఇళ్ల వద్ద ఉన్న పిల్లలకు మంచి విద్యను అభ్యసించడానికి ఈ యొక్క కార్యక్రమం పిల్లల భవిష్యత్తుకు మంచి శుభ పరిణామం అన్నారు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలన్నారు ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు ఉంటాయని ఉచితంగా టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్ లు, బూట్లుతో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ మంచి అధ్యాపకుల ద్వారా విద్యను అభ్యసించే విధంగా అన్ని కూర్పులు చేయడం జరిగిందని ఈ సంవత్సరం ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే పదవ తరగతి పరీక్షలలో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారని ఈ విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లలు భవిష్యత్తుకు పునాది వేయాలని ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, అన్నారు పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ప్రతిభ పురస్కార అవార్డులను విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు టిడిపి నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఎంపీడీవో జయశ్రీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అంగన్వాడీ సెంటర్‌లో చెత్తను తొలగించండి

### గ్రామస్తుల వేడుకోలు

రైల్వేకోడూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజాపురం హరిజనవాడ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పూర్తిగా చెత్తతో నిండిపోయిందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఇచ్చే పోషకాహారం మరియు పాలు తదితర వస్తువులు ఉంటాయని, ఈ చెత్త ద్వారా మలినాలు అన్ని పౌష్టిక ఆహారంలో పడే పరిస్థితులు మెండుగా ఉంటాయని, చెత్త విషయం అధికారులకు తెలిపినా పట్టినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు అంగన్వాడి కేంద్రం చుట్టూ ఉన్న చెత్తను తొలగించాలని చిన్నారులను కాపాడాలని గ్రామస్తులు తెలియజేశారు.

## సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



రైల్వే కోడూరు మండలంలోని అయ్యవారి పల్లి, బుడుగుంటపల్లి, మైసూరు వారిపల్లి, శెట్టిగుంట తదితర ప్రాంతాలకు చెందిన అనారోగ్యంగా ఉన్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధిని శనివారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు బాధితులకు అందజేశారు. వారు మాట్లాడుతూ అనారోగ్యంగా ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొంత ఉపశమనం కలిగే పరిస్థితులు ఉన్నా యని, బాధితులు తద్వారా సహాయ నిధిని సద్వినియోగం చేసుకొని ఉండాలని వారు పేర్కొన్నారు. రైల్వే కోడూరు చరిత్రలో ముఖ్యమంత్రి సహాయ నిధి జిల్లాలో అన్నిటికన్నా రైల్వే కోడూరు ప్రాంతానికి అందజేయడం జరుగుతుందని వారు అన్నారు. ముఖ్యంగా చెక్కులను ఇంటి వద్దకే వెళ్లి బాధితులకు అందజేయడం పట్ల ఎంతో సంతృప్తిగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శేఖర్ రాజు, బత్తెన గంగయ్య యాదవ్, అకేపాటి సుకుమార్ రెడ్డి, కొప్పరపు అరవింద్, డి.కృష్ణంరాజు, వివి కండ్రిగ మధుసూదన్ రాజుతో పాటు పలువురు కూటమికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత ఈసీడి స్కానింగ్ శిక్షణ

పెనగలూరు జూన్ 6 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం పెనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెనగలూరు మండల స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ అంటే కృత్రిమ మేధస్సు ఆధారిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మొత్తము 68 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ నిర్మల జ్యోతి పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధిలో ఏర్పడే సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు ఏఐ ఆధారిత ఈసీడి స్క్రీనింగ్ విధానం ఎంతగానో ఉపయోగ పడుతుందని వివరించారు. అలాగే డాక్టర్ మహమ్మద్ తౌసిఫ్ మాట్లాడుతూ ఈ సిడి స్క్రీనింగ్ విధానం చిన్నారుల శారీరిక మానసిక భాష, సామాజిక అభివృద్ధిని అంచనా వేసే పద్ధతులపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ, విజయకుమారి సురేఖ రాణి ఏఎన్ఎం విజయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ఈసీడి స్కానింగ్ శిక్షణ

పెనగలూరు, జూన్ 6 ప్రభాతవార్త



పెనగలూరు మండల స్థాయిలో అంగన్వాడీ కార్య కర్తలకు ఏఐ ఆధారిత కృత్రిమ మేధస్సు శిక్షణ కార్య క్రమాన్ని చిట్వేలి సిడిపివో నిర్మల జ్యోతి ఆధ్వర్యం లో నిర్వహించారు. శనివారం పెనగలూరు ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని 68 మంది అంగ న్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల, అభివృద్ధిలో ఏర్పడే సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు డాక్టర్ మహమ్మద్ తౌషిప్ మాట్లాడుతూ ఈసిడి స్క్రీనింగ్ విధానం చిన్నారుల శారీరిక మానసిక పరిస్థితి, సామాజిక అభివృద్ధిని అంచనా వేసే పద్ధతులపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించడంపై కలిగే ఉపయోగాల గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు వసుంధరమ్మ, విజయ కుమారి, సురేఖ రాణి, ఏఎన్ఎం విజయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరమేశ్వరమంగళంలో మాతమ్మ తల్లి కొలుపు



**పుత్తూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:** పరమేశ్వర మంగళం ఏఎడబ్ల్యు గ్రామంలో వెలసిన మాతమ్మతల్లి కొలుపుల వేడుకలు కనులపండుగగా సాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జరిగిన వేడుకలకు గాలి జగదీష్ ఆ గ్రామానికి చేరుకుని ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గాలి జగదీష్ ఆలయంలో మాతమ్మ తల్లిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

చిట్వేలి, జూన్ 6 ప్రభాతవార్త:



ఏపీ ఎండిసి పరిరక్షణకై జూన్ 8న విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి, సిఐటియు మండల కన్వీనర్ సుజాతలు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ మంగంపేట బైరటీస్ నందు బల్క్ టెండర్ల రద్దు, జరిగిన అవినీతిపై విచారణ, ట్రైనీలు ఔట్సోర్సింగ్ కార్మికులను క్రమబట్టికరణ, పునరావాస బాధితులకు న్యాయం చేయాలన్న తమ డిమాండ్ల సాధన కోసం ఏపీఎండిసి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన సోమవారం విజయవాడ ఎంబివికె విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మేధావులు, ప్రజాప్రతినిధులు, ఆలోచనపరులు, కార్మిక సంఘాల నాయకులు, మిల్లర్ల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఇందులో సిఐటియు నాయకులు శంకరయ్య ,మల్లి తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేలి తహసీల్దార్‌గా నరసింహారావు




చిట్వేలి, జూన్ 6, ప్రభాతవార్త:

చిట్వేలి మండల తాహసిల్దార్‌గా ఎస్.వి నరసింహారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ సిసెక్షన్ సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీ నిమిత్తం చిట్వేలికి రాగా, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న స్పందన రెడ్డి తిరుపతి జిల్లా కెవిబి పురానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తామని, భూ సంబంధిత సమస్యలు, పౌర సేవలకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశిత గడువులో పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది నూతన ఎమ్మార్వో కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెనగలూరు తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ



పెనగలూరు, జూన్ 6 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం పెనగలూరు మండల తహసీల్దార్‌గా ఎకే ప్రేమ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాళహస్తి నుంచి పెనగలూరు మండలానికి బదిలీపై వచ్చారు. సిబ్బంది సహకారంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తహసీల్దార్ కు రెవెన్యూ అధికారులు పూలబుకేలు ఇచ్చి ఘన స్వాగతం ఫలికారు. ఈ కార్యక్రమంలో డిటి సుమని, మండల సర్వేయర్ వాసు దేవ రెడ్డి, ఆర్ ఐ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజారెడ్డిచే లక్ష్మీపతికి ఘన సన్మానం



రైల్వేకోడూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలోని రంగనాయకుల పేటకు చెందిన లక్ష్మీపతి అనే యువకుడికి రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో రామిరెడ్డి ద్వాజా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికలలో వైసీపీకి పట్టు ఉన్న రంగనాయకుల పేటలో విస్తృతంగా పనిచేసే ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని లక్ష్మీపతిని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి రమణ, మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గంధం చంద్ర, మణి మరియు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్క నాటుదాం

### - భవిష్యత్ తరాలకు పచ్చని బహుమతి అందిద్దాం



వరదయ్యపాలెం, జూన్ 6, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరదయ్యపాలెం మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ అంకితభావాన్ని చాటుకున్నారు. అమ్మ పేరుతో మొక్క నాటుదాం అనే ప్రధానమంత్రి పిలుపును ఆచరణలో పెడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు చెట్ల పెంపకం ఒక శాశ్వత పరిష్కారమని తెలిపారు. ఒక మొక్క నేడు నాటితే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం గ్రీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పచ్చదనం పెంపు ద్వారా గ్రామాలు, పట్టణాలు మరింత ఆహ్లాదకరంగా మారడంతో పాటు ప్రకృతి సమతుల్యత కూడా కాపాడబడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కె. దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుత్తి త్యాగరాజు, సీనియర్ మహిళా నాయకురాలు శుభరత్నమ్మ, జనసేన జిల్లా కార్యదర్శి, తడ శ్రీను, ప్రధాన కార్యదర్శి వేలూరు, సూర్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు బి ప్రసాద్, ఉపాధ్యక్షులు లోకేష్, ఓబీసీ మోర్చా, కమ్యూనిటీ అధ్యక్షులు, వాసు రెడ్డి, భరణి, బాల్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఒక్కో ఇంట్లో ఒక్కో మొక్క ప్రతి గ్రామంలో పచ్చని భవిష్యత్ అనే సందేశంతో ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఒక భోజనంతో జీవితాల్లో మార్పు

**తిరుపతి విద్య, జూన్ 6 ప్రభాతవార్త**

ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్‌కు చెందిన హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమం తన స్ట్రీట్ మీల్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ ప్రభావంపై ప్రత్యేక నివేదికను విడుదల చేసింది. ప్రతిరోజూ అందించే ఒక భోజనం ఆకలిని తీర్చడమే కాకుండా, నిరాశ్రయులు, బలహీన వర్గాల వారికి పునరావాసం, వైద్య సహాయం, ఆశ్రయం, కుటుంబాలతో పునఃకలయిక వంటి అవకాశాలను కల్పిస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది. భారతదేశంలోని 20 రాష్ట్రాలతో పాటు పలు దేశాల్లో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 1.43 లక్షల మందికి పైగా లబ్ధిదారులను చేరుకున్నట్లు మలబార్ గ్రూప్ తెలిపింది. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ. అహమ్మద్ మాట్లాడుతూ, నిరంతరంగా అందించే ఒక భోజనం విశ్వాసాన్ని పెంచి, పునరావాసం మరియు గౌరవప్రదమైన జీవితానికి మార్గం చూపుతుంది అని అన్నారు. హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమం ఆకలి నిర్మూలనతో పాటు ఆరోగ్యం, ఆశ్రయం, పునరావాసం, సామాజిక పునఃకలయికకు కూడా తోడ్పడుతోందని నివేదిక పేర్కొంది.

# తిరుపతి డివిజన్

## ఛలో పుత్తూరు మెగా శాఖాహార సద్భావన ర్యాలీ



**పుత్తూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:** మెగా శాఖాహార సద్భావన ర్యాలీ శనివారం పుత్తూరు ఎస్ఆర్ఎస్ మైదానం నుంచి ఆరేటమ్మ గుడి వద్ద ఉన్న త్రినేత్ర పిరమిడ్ దివ్యధ్యాన దేవాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవహింస మహా పాపమని గ్రహిద్దాం అలాగే జీవహింస మానితే మాంసాహారం పూజించడం మానివేస్తే మనలో అంతర్గతంగా దాగి ఉన్న దయ, జాలి, కరుణ, ప్రేమ ఉప్పొంగి మానవులంతా పొందుతారని ఆ దేవతాన్ని పొందే ఏకైక మార్గమే ధ్యానం, శాఖాహార మార్గమని త్రినేత్ర దివ్య ధ్యాన దేవాలయం వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ధ్యానంలో హాజరై విజయవంతం చేశారు.

## ఏడు శనివారాల వెంకటేశ్వర మహాపూజ



**పుత్తూరు రూరల్,జూన్ 6 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని బజారువీధిలో వెలసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం శనివారాల వెంకటేశ్వర మహా పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏడు శనివారాలు ఈ పూజను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు.

## మోక్ష మార్గానికి హరినామ సంకీర్తనమే సోపానం

### -ప్రవచనకర్త చంద్రమోళి



**తిరుపతి, జూన్ 6 ప్రభాతవార్త :**

కలియుగంలో భగవంతుని సన్నిధికి చేరుకునేందుకు హరినామ సంకీర్తన, నామస్మరణ, భజన మార్గాలే అత్యంత సులభమైనవని ప్రముఖ ప్రవచనకర్త చంద్రమోళి పేర్కొన్నారు. రాయలసీమ రంగస్థలి ,భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ మాడవీధుల్లో శనివారం ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గత రెండున్నర ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటన తిరునామాలు అలంకరించుకుని, మంగళ వాయిద్యాల నినాదాల మధ్య హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ భక్తి పారవశ్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులతో కలిసి హరినామ సంకీర్తనలు ఆలపించారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా భక్తి, సామరస్యం, సత్సంగం పెంపొందడంతో పాటు ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుందని పేర్కొన్నారు. భజన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, భాస్కరాచారి, మునప్ప గారి మునినాథ రెడ్డి, వాసు దేవ రెడ్డి, అన్నూరు మునిరత్నమాచారి, చంద్రబాబు నాయుడు, కన్నప్ప గారి కేశవులు, విజయ భాస్కర్ రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, పురుషోత్తం యాదవ్, మిట్టపల్లి బ్రహ్మానందం, సిద్దవరం వెంకటాద్రి, శ్రావణి, జ్యోతి, జయమ్మ, అరుణమ్మ, పద్మావతి, కల్పన, పార్వతి, కళ్యాణి, సిద్ధమ్మ, సుశీల, కళాకారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ ముసుగులో దొంగతనాలు



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:**

వృత్తి ప్రైవేట్ ఫోటోగ్రాఫర్....ప్రవృత్తి దొంగతనాలు. ఇలా పాల్పడుతున్న వ్యక్తిని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి రాఘవేంద్ర నగర్‌కు చెందిన కె.దామోదర్‌రెడ్డి అనే దాము(38) తిరుమలలో ప్రైవేట్ ఫోటోగ్రాఫర్‌గా ఉంటూన్నాడు. మద్యానికి అలవాటుపడిన అతను యాత్రికులు నిద్రిస్తున్న సమయంలో వారి బ్యాగ్‌లను దొంగతనం చేసి అందులోని బంగారు నగలను కాజేశాడు. ఇలా తిరుమలలో రామ్‌భగీచా విశ్రాంతి గృహం 3వద్ద యాత్రికుల బ్యాగ్‌ను అపహరించాడు. అందులోని 71గ్రాముల బంగారు. నగలు ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల 2టౌన్ ఎస్ఐ రమేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని శనివారం అరెస్ట్ చేశారు.

## నీట్ పేపర్ లీకేజీపై ఏఐఎస్ఎఫ్ నిరసన

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్




**తిరుపతి విద్య, జూన్ 6 ప్రభాతవార్త**

నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ సమితి పిలుపు మేరకు శుక్రవారం తిరుపతిలోని ఎంఆర్‌పల్లి సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో శ్రమించి నీట్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్నారని, అలాంటి పరీక్షల్లో పేపర్ లీకేజీలు చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు రెండు సంవత్సరాల పాటు కష్టపడి చదవడమే కాకుండా ప్రత్యేక కోచింగ్ తీసుకుని పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో జరుగుతున్న లోపాల కారణంగా విద్యార్థుల సమయం, శ్రమ వృథా కావడంతో పాటు వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా నీట్ పరీక్షల నిర్వహణపై వివాదాలు తలెత్తాయని గుర్తుచేస్తూ, జాతీయ స్థాయి పరీక్షల్లో పారదర్శకత, విశ్వసనీయతకు భంగం కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పనితీరుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్‌టీఏను రద్దు చేసి పారదర్శకమైన ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. నీట్ పరీక్షల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి వినయ్, ఓంరాజ్, గర్ల్స్ కన్వీనర్ గ్రేస్, సురేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## 9న రాష్ట్ర వ్యాప్త రాస్తారోకో కార్యక్రమాలను జయప్రదం చేయండి

### – చంద్రశేఖర్‌రెడ్డి పిలుపు



**పుత్తూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:**

పుత్తూరు డివిజన్ భారతకమ్యూనిస్టు పార్టీ సమితి సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు హద్దుఅదుపు లేకుండా పోతుందని పెంచేవారికి బుద్ధి లేకుండా ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతున్నారని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చాయని, అందులో భాగంగా పుత్తూరు ప్రాంతంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సమావేశం చర్చించడం జరిగిందని ఆయన అన్నారు. పెట్రోల్,డీజిల్,నిత్యావసర సరకుల ధరలు తగ్గించాలని ప్రైవేటీకరణ ఆపాలని 9న జరగబోయే రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రాస్తారోకో జయప్రదం చేయాలని సమావేశంలోనిర్ణయించారు. సమావేశంలో నాయకులు చంద్రబాబు, గోపి, రమణ, రవి, ధనమ్మ, భాస్కర్,దిలీప్,కృష్ణారెడ్డి, అన్బు, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## పార్టీ ఓట్లను...కాపాడుకుందాం



తొట్టంబేడు, జూన్ 6 ప్రభాతవార్త : బిఎల్ఏ అంటే బూత్ లెవెల్ ఏజెంట్ అని ఇది పూర్తిగా ఎలక్షన్ కమిషన్ గుర్తించిన రాజకీయ పార్టీ పదవి అని మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజ నాయుడు అన్నారు. ఆయన శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశహాలు నందు బూతు ఇంచార్జులు యూనిట్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల పరిశీలన, ఓటర్ల లిస్టులో తప్పులు లేకుండా చూడటం,పార్టీ ఓట్లు కాపాడు కోవడం, తప్పుడు నమోదులు ఉంటే నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయడం, చనిపోయిన వారి ఓట్లు అదేవిధంగా గ్రామాల్లో లేకుండా పట్టణాలకు వలస వెళ్లి ఉన్న పేర్లు తొలగించడం చేయాలన్నారు. తప్పులు సరి చేయటం,డూప్లికేట్ ఓట్లు బోగస్ఓట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అందరూ బిఎల్ఓ తో కలిసి పనిచేసి లిస్టులను పక్కాగా ఉండేలాగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ ధనంజయ నాయుడు, 9బూతులకు ఇంచార్జ్ యూనిట్ నాయకులు లెక్కల మురళి నాయుడు,ఏజీపి కమలాకర్, సుధాకర్,శంకర్, మునిరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఏని తక్షణమే రద్దు చేయాలి



శ్రీకాళహస్తి,జూన్ 6 ప్రభతవార్త: నీట్ ప్రశ్న పత్రాల లీకేజ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఏఐయస్ఎఫ్ తిరుపతి జిల్లా సమాయ కార్యదర్శి కోగిల మునిచందు డిమాండ్ చేసారు. శనివారం వారు మాట్లాడుతూ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన ల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పరీక్షా పత్రం లీక్ కావడంతో పరీక్షను రద్దు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ సంస్థను తక్షణమే రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి శివ, అధ్యక్షులు అభి, పట్టణ నాయకులు సాయి కృష్ణ, అర్జున్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుందాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం



శ్రీకాళహస్తి రూరల్, జూన్ 6 ప్రభాతవార్త : సమాజాన్ని పట్టిపీడిస్తున్న వాతా వరణ కాలుష్యాన్ని తరిమి కొట్టాలని అందుకు పర్యావరణాన్ని కాపాడుకొనుటే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ప్రగతి సేవా సంస్థ ఏర్పాటు చేసినఅ వగాహన సదస్సులో కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని బివిపురం పాపనపల్లి దొడ్లమిట్ట ఎర్రగుడిపాడు గ్రామాల్లో విద్యార్థులకు సద్వినియోగం చేసేందుకు పర్యావరణం మొక్కల పెంపకం, వాతావరణ కాలుష్యం నివారణ, ప్లాస్టిక్ వినియోగం వినియోగం తగ్గించడం ఇంధన పొదుపు విద్యుత్ ఆదా నీరు సక్రమంగా వినియోగించడం నీటి వినియోగం వేసవిలో నీటి ఎద్దడి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అగ్ని ప్రమాదాలు ఏర్పడకుండా అప్రమత్తతపై అవగాహన కల్పించారు. సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వేసవిసెలవులను సద్వినియోగం చేసుకుని సమయం వృధా కాకుండా పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా చైతన్య పరచటమే లక్ష్యంగా ప్రగతి సంస్థ పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కో కన్వీనర్ రామచంద్ర విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన బాల్యం ... బంగారు భవిష్యత్తుకు పునాది




పులిచెర్ల, జూన్ 6 ప్రభాతవార్త: ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషి చేయాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ సిడిపిఒ వాణి శ్రీదేవి పేర్కొన్నారు. ఆమె ఆధ్వర్యాన పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన నవచేతన బాల్యారంభ అభివృద్ధి స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం నందు ఆమె మాట్లాడుతూ ఒక చిన్నారి జీవితంలో గర్భధారణ నుండి రెండేళ్ల వయస్సు వరకు గల వెయ్యి రోజులు అత్యంత కీలకమైన సమయమన్నారు. బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో తగిన సేవలందించేందుకు "నవచేతన" అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాధనం 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. యల్లంకివారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యల్లయ్య మాట్లాడుతూ నాడీ వ్యవస్థ అభివృద్ధిలో లోపాల వలన పిల్లలలో ఆటిజం వస్తుందని దీనిని నివారించాలంటే గర్భవతికి సమతుల ఆహారం అందజేయడం, పుట్టిన బిడ్డకు ఆరునెలల పాటు తల్లిపాలు మాత్రమే అందజేయడం, వ్యాధినిరోధక టీకాలు వేయించడం, అనుబంధ ఆహారం మరియు పిల్లలకు తల్లిదండ్రుల మధ్యన అనుబంధం అవసరమని తెలిపారు. పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అపర్ణ చిన్నారులలో సంభవించే పుట్టుక లోపాలు, పోషకాహారలోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులను, వాటి లక్షణాలను క్లుప్తంగా వివరించి, వాటిని ఎలా గుర్తించాలో తెలిపారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ బాల్యాభివృద్ధి దశలలోని మైలురాళ్ల ప్రాముఖ్యతను వివరించి, వాటి పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, అభివృద్ధి ఆలస్యాలు మరియు వైకల్యాలను త్వరగా గుర్తించడం ద్వారా వారికి మద్దతు, రెఫరల్ సేవలు, చికిత్స అందజేయవచ్చునని అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. వాణి శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు యల్లయ్య, అపర్ణ, హరిప్రియ, ఐ.సి.డి.యస్. సూపర్ వైజర్లు సుహాసిని, విజయలక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్ పురుషోత్తం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జయసింహకు తహశీల్దార్‌గా పదోన్నతి

పులిచెర్ల, జూన్ 6 ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో జూన్ 4న జిల్లాలో అర్హత గల డిప్యూటీ తహసీల్దార్లకు, తాసిల్దారుగా పదోన్నత కల్పిస్తూ సీసీఎల్ఏ ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పులిచెర్ల మండలం తాసిల్దార్ జయసింహకూ డిప్యూటీ తాసిల్దార్ నుంచి తాసిల్దార్‌గా పదోన్నతి లభించింది. తాసిల్దార్ జయసింహకు పదోన్నతి రావడం పట్ల రెవెన్యూ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## తహసీల్దార్‌గా రోజారాణి నియామకం



నాగలాపురం, జూన్ 6 ప్రభాతవార్త: నాగలాపురం మండల నూతన తహసీల్దార్‌గా ఒ.కె.రోజా రాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న హనుమాన్‌నాయక్ బదిలీపై దక్షిణ మండలానికి వెళ్లగా నారాయణవనం తహసీల్దార్‌గా పని చేస్తున్న రోజారాణి సాధారణ బదిలీపై నాగలాపురం నియమితులయ్యారు...అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం, జూన్ 6 ప్రభాతవార్త: సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో నాగలాపురం నుంచి చిన్నపాండూరు వరకు వయా టీపీ కోట మీదుగా చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులను ఆర్అండ్‌బీ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ), డిప్యూటీ ఇంజనీర్(డీఈ)లు పరిశీలించారు. ఈ సందర్భంగా నాగలాపురం టీటీడీ ఆర్చి పెట్రోల్‌బంకు నుంచి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) వరకు సిమెంటు రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే రూ.ఒక కోటి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యేతో కలిసి అధికారులు పరిశీలించి పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాగలాపురం ఎస్ఐ సునీల్, మాజీ ఎంపీపీ మురళి, ఎస్.ఎం.సురేష్, ఇళంగోవన్‌రెడ్డి, పద్మరాజు, శిల్పి, పరశురాం, నారాయణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేకరణ స్వల్పం...బిల్లులు అధికం: డీజిల్ కొను'గోల్' మాల్!




తొట్టంబేడు, జూన్ 6 ప్రభాతవార్త: తొట్టంబేడు గ్రామ సచివాలయం 2 పరిధిలో కొంతకాలంగా సాగుతున్న డీజిల్ అక్రమాల భాగోతం శనివారం నాడు బహిర్గతమైంది. పారిశుధ్య నిర్వహణ, ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడే ట్రాక్టర్ల డీజిల్ కోటాను కొందరు కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా నొక్కేస్తున్న వైనం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సేకరణ స్వల్పం కాగా చెల్లింపులు రెట్టింపు డీజల్ వాడకం భాగోతాన్ని సచివాలయ పారిశుద్ధ్య సిబ్బంది చేతివాటం బట్టబయలు అయ్యింది. శనివారం అందిన సమాచారం మేరకు ఈ సం ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి హరిప్రియ ట్రాక్టరుకు డీజిల్ కొట్టించడం కోసం తన సిబ్బందికి రూ.1,000 నగదును పంపించారు. అయితే, సదరు సిబ్బంది కేవలం రూ.500లకు మాత్రమే డీజిల్ పట్టుకుని, మిగిలిన రూ.500 లను గుట్టుచప్పుడు కాకుండా కాజేశారు. ఇలా తక్కువ మొత్తానికి డీజిల్ పట్టిస్తూ...రికార్డుల్లో మాత్రం ఎక్కువ మొత్తానికి తప్పుడు బిల్లులు సృష్టిస్తూ నిధులను దారి మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**ఇంటి పన్నుల్లోనూ మామూళ్ల దందా?:**

డీజిల్ దారిమళ్లింపు వ్యవహారమే కాకుండా ఇదే సచివాలయం పరిధిలో కొత్త ఇళ్లకు పన్నులు (అసెస్మెంట్) వేయడానికి కూడా పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం పన్నులు నిర్ణయించాల్సిన సిబ్బంది ప్రజల నుంచి వేలాది రూపాయలు 'మామూళ్లుగా డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కింది స్థాయి సిబ్బంది ఇలా అవినీతి అక్రమాలకు తెగబడుతున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడలు మానసిక వికాశానికి దోహదం: బృందమ్మ



శ్రీకాళహస్తి,జూన్ 6 ప్రభాతవార్త: క్రీడలు మానసిక వికాశానికి దోహదపడ తాయని, దేహాధారుడ్యాన్ని పెంచుతాయని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మెమోరీయిల్ ఆల్ ఇండియా 2 సీరిస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పోటీలను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు ఎనలేని ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. క్రీడల అభివృద్ధికి సంబంధించి శాప్ చైర్మెన్ పదవిని తిరుపతి జిల్లాలోని తిరుపతి యువకునికి అవకాశం కల్పించటం ఈ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తింపుకు నిదర్శనం అన్నారు. క్రీడాకారులకు సకల సదుపాయాలతో పాటు చక్కటి క్రీడా మైదానాలు ఏర్పాటుకు అవకాశం కల్పించుటకు స్థానిక శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఆమె పోటీలకు జ్యోతి ప్రజ్వాలన చేసారు. క్రీడా జ్యోతిని వెలిగించారు. గెలుపు వోటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలన్నారు. ఓటమి గెలుపుకు మొదటి మెట్లు అనే విషయాన్ని విస్మరించరాదని బృందమ్మ వివరించారు.ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను చూపి దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా రాణించాలన్నారు.

## జడ్జీలు లేక... కేసులు పరిష్కారం కాక!



శ్రీకాళహస్తి,జూన్ 6 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి న్యాయస్థానాలకు జడ్జిల్లేక కేసులు పరిష్కారంకాక కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని బార్ అసోసియేషన్ ప్రతినిధి బృందం శనివారం జిల్లా జడ్జి అరుణా సారికను కలసి అభ్యర్థించారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ మూడు కోర్టులకు జడ్జిల్లేక కేసులు పెరిగిపోతు న్నాయని అభ్యర్థించారు. గత కొంత కాలంగా జడ్జిల్లేక న్యాయవాదులకు కూడా పని లేకుండా ఇబ్బంది పడుతున్నామని కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా జడ్జికి వివరించారు. శ్రీకాళహస్తిలోని న్యాయస్థానాల్లో సుమారు 7వేలకు పైగా కేసులు పెండింగ్ ఉన్నాయన్నారు. దాంతో కొందరు హైకోర్టును ఆశ్రయిస్తున్నారని వివరించారు. ఇక శ్రీకాళహస్తిలో చక్కటి రెండు అంతస్థుల భవనాన్ని నిర్మించారని కానీ ఇక్కడలిఫ్ట్ సదుపాయం కల్పించాలని కోరారు. కాగా బార్ అసోసియేషన్‌కు ప్రత్యేక భవనం లేదని దానిని మంజూరు చేయాలని అభ్యర్థించినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధి వివరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరంబాకం మునిప్రసాద్, ఉపాధ్యక్షులు అంకయ్య, కార్యదర్శి తులసీరాం, సీనియర్ న్యాయవాదులు కన్నలి ప్రభాకర్‌రెడ్డి, కె.కుమార్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జికి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు.

## గుడిమల్లం ఆలయానికి బస్సుల కోసం చైర్మెన్ చర్చలు



శ్రీకాళహస్తి,జూన్ 6ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నుంచి గుడిమల్లం ఆలయానికి బస్సులను నడపాలని ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోమేనేజర్ రేవతిని కోరారు. శనివారం ఆయన డిపో మేనేజర్‌తో కలసి ఆలయ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ప్రయోగాత్మకంగా మంగళం డిపో వారు ప్యాకేజి నడిపారని వివరించారు. రెండు ట్రిప్పులు రోజూ వస్తుందని ఒక్కొక్క రోజు 150 మంది ప్రయాణీకులు ప్యాకేజిలో గుడిమల్లంతో పాటు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుంటున్నారని డిపో మేనేజర్‌కు వివరించారు. కాగా శ్రీకాళహస్తి నుంచి కూడా ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి, గుడిమల్లం, తిరుచానూరులను దర్శించుకునేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. బస్సుల్లో వస్తున్న భక్తులు గుడిమల్లంలోని పరశురామేశ్వరుని శ్రీకాళహస్తీశ్వరాలయం లోని వాయులింగేశ్వరుని దర్శనంతో ఎంతో సంతృప్తిగా ఉన్నారని గిరినాయుడు డిపోమేనేజర్‌కు వివరించారు. అయితే ఇప్పటికే తమకు బస్సుల కొరత ఉందని,అయినా మీ ప్రతిపాదనలను ఆర్ఎంకు పంపి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో ఆర్‌టిసి సిబ్బంది వై.డి.కుమార్ పాల్గొన్నారు.

## పరశురామేశ్వరుని సేవలో జిల్లా కలెక్టర్ కుటుంబసభ్యులు



ఏర్పేడు,జూన్ 6 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన మహిమా న్విత స్వామి పరశురామేశ్వరుని సేవలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వారికి ఆలయ మర్యాద లతో ఆలయ చైర్మెన్ బత్తలగిరినాయుడు సూచనలతో దర్శనం ఏర్పాట్లను ఆలయ ఇఓ మునిశేఖర్, వేదపండితులు ఆలయ సిబ్బంది ప్రధానద్వారా వద్ద ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లనుదర్శించుకున్న వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు అందించారు.

## పారిశుద్ధ్యంతో ప్రజకు ఆరోగ్యం

**-చెత్త సేకరణకు ఆటోల ప్రారంభోత్సవం**



తొట్టంబేడు, జూన్ 6 ప్రభాతవార్త: పారిశుద్యంతో ప్రజలకు మంచి ఆరోగ్యం కల్గించ వచ్చునని అందుకు కూటమి ప్రభు త్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని బొజ్జల బృందమ్మ అన్నారు. శనివారం ఆమె మండలంలోని పలు గ్రామాలకు మంజూరు అయిన ఆటోలనులబ్దిదారులకు అంద జేసారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన (పిఎంఎజివై) పథకం ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం నందు మూడు గ్రామాలకు తడి చెత్త, పొడి చెత్త ఎలక్ట్రిక్ ఆటో వాహనాలను తొట్టంబేడు మండలం ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ గ్రీన్ అంబాసిడర్లకు అందజేశారు. తొట్టంబేడు మండల ఎంపీడీవో పి.సురేంద్రనాథ్, బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం (పిఎంఎజివై) పథకం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా మండలంలోని కాసరం, కంచనపల్లి, ఇలగనూరులో ఈ ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా వేగవంతంగా చెత్తను సేకరించి వాటిని సేంద్రియ ఎరువుగా తయారు చేసేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి సురేంద్రనాథ్, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్,గుడిమల్లం ఆలయ చైర్మన్ గిరినాయుడు,మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనంజయ నాయుడు,9 బూతుల యూనిట్ ఇంచార్జ్ లెక్కల.మురళి నాయుడు,సింగిల్ విండో చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరుమని,సుధాకర్‌యాదవ్,ఏజీపీ కమలాకర్, చేమూరు టిడిపి బూత్ కన్వీనర్ మునిరాఘవరెడ్డి,మల్లీగుంట ఎస్సి బూత్ ఇంచార్జ్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకత్వాన్ని వెలికి తీయటమే లక్ష్యం



శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త: విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న సృజ నాత్మకతను వెలికి తీయటానికి కూటమి ప్రభుత్వంలో యువ నాయకుడు లోకేష్ గ్రంథాలయాల ద్వారా ప్రయత్నించారని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి వివరించారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిసిందని గ్రంథాలయాధికారి ఏ.హరికృష్ణ తెలిపారు. గ్రంథాలయ అధికారులు లావణ్య హరిక్రిష్ణ విద్యార్థులు తో కలిసి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి సత్కరించారు. వివిద ఆటల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రలు ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ గురువారెడ్డి అందజేశారు. విద్యార్థిని యం. జాహ్నవి వేసిన భరతనాట్యం నృత్యాని చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డిగారు తిలకించారు. ఆ విద్యార్థిని అభినందించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటయ్యని వాలంటీర్స్ ముని సుబ్బారెడ్డి, షణ్ముగం, యుగంధర్, మంజునాథ్, రేవతి లను జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు పాఠకులు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొనారు.

## వ్యాపార లావాదేవీల్లో వివాదం

తిరుమల, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో పోలీస్, విజిలెన్స్ అధికారులు వైఫల్యం మరోసారి స్పష్టమైంది. తిరుమల టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో శుక్రవారం రాత్రి ఘర్షణ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తుల మధ్య వ్యాపార లావాదేవీల విషయంలో పరస్పర దాడులు చేసుకున్నారు. హోటల్స్‌లోని పనిముట్లతో దాడి చేయడంతో తలపై దాడులతో రక్తస్రావం అయింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద అనధికార కూల్‌డ్రింక్స్ వ్యాపారుల మధ్య గొడవ హోటల్స్ వరకు పాకింది. ఈ ఘటనతో శుక్రవారం రాత్రి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపార లావాదేవీలతోనే ఈ గొడవ జరిగిందని పోలీసులు సమాచారం.

## అనుమతులు ఉన్నాయా..? ఆడిట్ జరిగిందా!

తిరుపతి విద్య, జూన్ 6ప్రభాత వార్త: జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల సన్నద్ధతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటి అమలు విషయంలో పెద్ద ఎత్తున లోపాలు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి విద్యాసంస్థకు వార్షిక అనుమతులు తప్పనిసరి అయినా వాటి పరిశీలన ఎంత మేర జరుగుతోందన్న ప్రశ్న తలెత్తుతోంది. అనుమతుల పునరుద్ధరణ కేవలం కాగితాలకే పరిమితమవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు నిర్వహించినట్లు రికార్డులు ఉన్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యాసంస్థల గుర్తింపు ప్రక్రియలో పారదర్శకత లోపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే ఉల్లంఘనలు పెరుగుతున్నాయని విద్యావేత్తలు అంటున్నారు. ప్రతి ఏడాది ఫీజుల పెంపు ప్రైవేట్ విద్యాసంస్థల్లో సాధారణ అంశంగా మారింది. అడ్మిషన్ల సమయంలో లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఆటస్థలం అత్యవసరమని విద్యా నిపుణులు చెబుతున్నారు. కానీ అనేక ప్రైవేట్ పాఠశాలల్లో ఆటస్థలం లేకుండానే తరగతులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.స్కూల్ బస్సుల భద్రత ప్రతి ఏడాది చర్చనీయాంశమవుతున్నా సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది. ఫిట్‌నెస్ లేని వాహనాలు విద్యార్థులను తీసుకెళ్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. విద్యాశాఖ, రవాణాశాఖ, అగ్నిమాపక శాఖలు తరచూ తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జూన్ 12కు ముందే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర తనిఖీలు చేపట్టాలని డిమాండ్ పెరుగుతోంది. విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాల విషయంలో ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం అవలంబించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కబ్జా కోరల్లో కౌండన్య నది

**-దర్జాగా 2.5 ఎకరాల భూములు హాం ఫట్-।అక్రమ లే ఔట్‌కు సన్నాహాలు**




పలమనేరు, జూన్ 6, ప్రభాత వార్త: పలమనేరు సమీపంలోని నాగమంగళం వద్ద కౌండిన్య నది ఒడ్డున దాదాపు 2.5 ఎకరాల అత్యంత విలువైన భూములు కబ్జాకు గురయ్యాయి. కబ్జాదారులు దర్జాగా రాత్రికి రాత్రే చదును చేసి లే ఔట్లు వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పలమనేరు నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక్క అతిపెద్ద నది కౌండిన్య. పెద్దపంజాణి, గంగవరం, పలమనేరు మండలాల్లో దాదాపు 70 కి.మీలు ప్రయాణించి తమిళనాడు రాష్ట్రం మోర్ధాన వద్ద పాలారునదిలో కలుస్తోంది. ఈ నీటిని సద్వినియోగం చేసుకోవడానికి గతంలో 20 ఏళ్ళ క్రితం అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత మోర్ధాన ప్రాజెక్టు నిర్మించారు. ఈ నీటితో తమిళనాడులో వేలాది ఎకరాల పంట భూములు సస్యశ్యామలమయ్యాయి. మోర్ధాన ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా కూడా విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇక పలమనేరు నియోజకవర్గంలోని నదిపొడవునా వివిధ ప్రాంతాల్లో దాదాపు 21 చెక్‌డ్యాములు నిర్మించి రైతుల పంట భూములకు నీరందిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి నదిలో నీరు ప్రవహిస్తే రెండేళ్ళపాటు చుట్టుపక్కల వ్యవసాయ బోర్లులో భూగర్భజలాలు పెంపొంది రైతులు పంటలు పండిస్తారు. ఈ పరిస్థితిలో నాగమంగళం వద్ద కౌండిన్య నది కబ్జాకు గురి కావడం ఆందోళన కలిగిస్తోంది. నదిఒడ్డున గజం స్థలం విలువ దాదాపు రూ.5 వేలు వరకు ధరపలుకుతోంది. దీంతో కబ్జాదారుల కన్ను నది ఒడ్డున ఉన్న ఖాళ ఈ స్థలంపై పడింది. అత్యంత విలువైన ఈ స్థలంలో ఏదైనా పరిశ్రమలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలా ముందు ఆలోచనలతో కొందరు ఆక్రమణ దారులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అందిన మేరకు కబ్జా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కబ్జాను ఆపాలని పలువురు కోరుతున్నారు.

## సిబ్బంది ఉన్నా మూతపడుతున్న సచివాలయం!

**ఇబ్బందులు పడుతున్న వెంకటదసరాపల్లి మండల ప్రజలు**

పులిచర్ల, జూన్ 6 ప్రభాతవార్త: మండలంలోని వెంకటదసరాపల్లి పంచాయతీ సచివాలయం సిబ్బంది ఉన్నప్పటికీ తరచూ మూతపడుతుండటంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన సచివాలయం పనిచేయకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల దరఖాస్తులు, ఇతర ప్రభుత్వ సేవల కోసం సచివాలయానికి వచ్చిన ప్రజలు కార్యాలయం మూసి ఉండటంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ కార్యాలయానికి తాళాలు వేయడం దేనికి సంకేతమని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సచివాలయం తరచూ మూతపడటం వల్ల ప్రభుత్వ సేవలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనేస్పందించి సచివాలయం పనితీరుపై విచారణ జరిపి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సేవల కోసం ఏర్పాటు చేసిన సచివాలయం ప్రజలకు అందుబాటులో లేకపోతే దాని ప్రయోజనం ఏమిటి? అని వెంకటదసరాపల్లి గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## నారాయణవనం తహశీల్దారుగా భార్గవి నియామకం

నారాయణవనం, జూన్ 6 ప్రభాతవార్త : నారాయణవనం మండల తహశీల్దారుగా భార్గవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన రోజారాణిని నాగలాపురం మండలకు బలదిలీ చేయకగా, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న భార్గవిని నారాయణవనంకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు సిబ్బంది స్వాగతం పలికారు. ప్రజలకు అందించాల్సిన రెవెన్యూ సేవలకు సంబందించి పాదర్శకంగా పని చేసి అందిరికి న్యాయం చేస్తానని తెలిపారు. ప్రజలకు సంబందించిన భూ సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిస్కరించడానికి కృషి చేస్తానన్నారు. సిబ్బంది కూడా తనకు సహకరించాలన్నారు.